గౌరీ దశకమ్ - భావార్థముతో



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

గౌరీ దశకమ్

01. లీలాలబ్ధస్థాపితలుప్తాఖిలలోకాం
లోకాతీతైర్యోగిభిరంతశ్చిరమృగ్యామ్
బాలాదిత్యశ్రేణిసమానద్యుతిపుంజాం
గౌరీమంబామంబురుహాక్షీమహమీడే॥
(గౌరీం అంబాం అంబురుహాక్షీం అహమీడే)

తన లీలచే సమస్త లోకములను సృష్టించి కాపాడి నశింపచేయునదీ, లోకాతీతులైన యోగులచే చిరకాలముగా వెతకబడుచున్నదీ, బాలసూర్య సమూహము వంటి కాంతి మండలము కలదీ, పద్మములవంటి కన్నులు కలదీ అగు జగదంబయైన గౌరీదేవిని నేను స్తుతించు చున్నాను.

పద్మములవంటి నేత్రములు కలిగి, సమస్త జగములను సృష్టించి లయము చేస్తూ, యోగులు తమ హృదయమలలో ధ్యానిస్తూ ఉన్న, ఉదయిస్తున్న కోటిసూర్యుల సమాన ప్రభలతో వెలిగిపోతున్న శ్రీ గౌరీదేవిని ఆరాధిస్తున్నాను.

02. ప్రత్యాహారధ్యానసమాధిస్తితిభాజాం
నిత్యం చిత్తే నిర్వృతికాష్ఠాం కలయంతీమ్।
సత్యజ్ఞానానందమయీం తాం తనురూపాం
గౌరీమంబామంబురుహాక్షీమహమీడే॥

ప్రత్యాహారము - ధ్యానము - సమాధి అను యోగముల నాచరించు యోగుల మనస్సునందు ఎల్లప్పుడు సంతోషమును కలిగించునదీ, సత్యము - జ్ఞానము - ఆనందములు స్వరూపముగా కలదీ, సూక్ష్మరూప మున్నదీ, పద్మములవంటి కన్నులు కలదీ అగు జగదంబయైన గౌరీదేవిని నేను స్తుతించు చున్నాను.

ఎవరి మూర్తిని యోగులు తమ హృదయాంతరాళలో దర్శించారో, ఏ పరాశక్తి మనలో బుద్ధిరూపిణిగా ఉండి మనకు శాంతి ప్రసాదిస్తోందో, శాంతి జ్ఞాన స్వరూపిణియై, పద్మములవంటి నేత్రములు కలిగిన శ్రీ గౌరీదేవిని ఆరాధిస్తున్నాను.

03. చంద్రాపీడానందితమందస్మితవక్త్రాం
చంద్రాపీడాలంకృతనీలాలక(శోభామ్)భారామ్।
ఇంద్రోపేంద్రాద్యర్చితపాదాంబుజయుగ్మాం
గౌరీమంబామంబురుహాక్షీమహమీడే॥

చంద్రచూడుడగు శివునిచే ఆనందింపచేయబడిన చిరునవ్వు ముఖము కలదీ, తన నల్లని కురులలో చంద్రుని అలంకరించుకున్నదీ, ఇంద్రుడు, విష్ణువు మొదలగు దేవతలచే పూజింపబడు పాద పద్మములు కలదీ, పద్మముల వంటి కన్నులు కలదీ అగు జగదంబయైన గౌరీదేవిని నేను స్తుతించుచున్నాను.

బాలచంద్రుని శిరసున ధరించిన తన నాథుడైన శివుని దర్శించిన ఆనందంలో మందస్మిత వదనము కలిగి, శిరసున ధరించిన చంద్ర రేఖతో మెరిసిపోతున్న నల్లని సుదీర్ఘమైన కేశపాశము కలిగి, ఇంద్రుడు, ఉపేంద్రుడు సేవించే పాద పద్మములు కలిగిన శ్రీ గౌరీదేవిని ఆరాధిస్తున్నాను.

04. ఆదిక్షాంతామక్షరమూర్త్యా విలసంతీం
భూతే భూతే భూతకదంబప్రసవిత్రీమ్।
శబ్దబ్రహ్మానందమయీం తాం తటిదాభాం
గౌరీమంబామంబురుహాక్షీమహమీడే॥

'అ' కారము మొదలు 'క్ష' కారము వరకు ఉన్న అక్షరములు తన స్వరూపముగా విలసిల్లుచున్నదీ, పంచ మహా భూతములలో (భూమి, నీరు, గాలి, అగ్ని, ఆకాశము) ప్రతి దానియందు అనేక ప్రాణులను సృష్టించునదీ,

శబ్దబ్రహ్మ స్వరూపిణియైనదీ, ఆనందముతో నిండినదీ మెరుపువలే ప్రకాశించునదీ, పద్మముల వంటి కన్నులు కలదీ, అగు జగదంబయైన గౌరీ దేవిని నేను స్తుతించు చున్నాను.

ఆద్యంతములు లేక, క్షరము కానిదై, ఈ చరాచర జగత్తును సృష్టించినదై, ప్రణవనాదమై, మెరుపువలే ప్రకాశించునదై, పద్మముల వంటి నేత్రములు కలదైన శ్రీ గౌరీదేవిని ఆరాధిస్తున్నాను.

05. మూలాధారాదుత్థితవీథ్యా విధిరంధ్రం
సౌరం చాంద్ర వ్యాప్య విహారజ్వలితాంగీమ్।
యేయం సూక్ష్మాత్సూక్ష్మతనుస్తాం సుఖరూపాం
గౌరీమంబామంబురుహాక్షీమహమీడే॥

సుషుమ్నా నాడీ మార్గము ద్వారా మూలాదార చక్రము నుండి బ్రహ్మ రంధ్రము వరకు సూర్య చంద్ర స్థానములైన "ఇడా" "పింగళా" నాడుల యందు విహరించు తేజోమూర్తి యైనదీ, సూక్ష్మమైన పదార్థము కంటే సూక్ష్మమైనదీ, సుఖస్వరూపిణియైనదీ, పద్మముల వంటి కన్నులు కలదీ అగు జగదంబయైన గౌరీదేవిని స్తుతించు చున్నాను.

మూలాధార చక్రంలో ఉద్భవించి, సూర్య చంద్ర సమాన కాంతితో, ఒక అగ్ని జ్వాలవలె సూక్ష్మాతి సూక్ష్మమై, ఆనంద స్వరూపిణిగా పద్మములవంటి నేత్రములతో ప్రకాశించే శ్రీ గౌరీదేవిని ఆరాధిస్తున్నాను.

06. నిత్యః శుద్ధో నిష్కల ఏకో జగదీశః
సాక్షీ యస్యాః సర్గవిధౌ సంహరణే చ।
విశ్వత్రాణక్రీడనలోలాం శివపత్నీం
గౌరీమంబామంబురుహాక్షీమహమీడే॥

నిత్యుడు - శుద్ధుడు - పరిపూర్ణుడు - ఒక్కడు - జగదీశుడు అగు పరమేశ్వరుడు గౌరీదేవి చేయు సృష్టి స్థితి లయలకు సాక్షి. ప్రపంచరక్షణము అను క్రీడయందు ఇష్టము కలదీ, శివుని భార్య యైనదీ, పద్మములవంటి కన్నులు కలదీ, అగు జగదంబయైన గౌరీదేవిని నేను స్తుతించు చున్నాను.

అంతులేని, మచ్చలేని పవిత్రమూర్తియైన; జగదీశ్వరియై - సృష్టి, స్థితి, లయలకు సాక్షీరూపిణియై - ఈశ్వరుని దేవేరియైన, పద్మములవంటి నేత్రములు కలిగిన శ్రీ గౌరీ దేవిని ఆరాధిస్తున్నాను.

07. యస్యాః కుక్షౌ లీనమఖణ్డం జగదణ్డం
భూయోభూయః ప్రాదురభూదుత్థితమేవ।
పత్యా సార్థం తాం రజతాద్రౌ విహరన్తీం
గౌరీమంబా మంబురుహాక్షీ మహమీడే॥

గౌరీదేవి గర్భమునందున్న సమస్తలోకములు మరల మరల పుట్టుచుండును. లీనమగుచుండును. భర్తతో కలిసి వెండికొండపై విహరించునదీ, పద్మములవంటి కన్నులు కలదీ, అగు జగదంబయైన గౌరీదేవిని నేను స్తుతించు చున్నాను.

ఎవరి ఉదరములో ఈ అంతులేని జగత్తు ఒక అండమువలె నిక్షిప్తమై ఉందో, ఎవరిలో అనేక దృశ్యాదృశ్య స్వరూపములు నిబిడీకృతమై ఉన్నాయో, తన నాథుని అర్థ శరీరమును స్వీకరించి, రజతగిరిపై విహరిస్తున్నదో, పద్మములవంటి నేత్రములు కలిగిన శ్రీ గౌరీ దేవిని ఆరాధిస్తున్నాను.

08. యస్యామోతం ప్రోతమశేషం మణిమాలాసూత్రే
యద్వత్క్వాపి చరం చాప్యచరం చ।
తామధ్యాత్మజ్ఞానపదవ్యా గమనీయాం
గౌరీమంబా మంబురుహాక్షీ మహమీడే॥

చరాచర రూపమైన ఈ ప్రపంచమంతయు, దారము నందు మణులవలే గౌరీ దేవియందు అల్లుకుని ఉన్నది. ఆద్యాత్మ జ్ఞానమార్గముచే తెలుసుకొనదగినదీ, పద్మముల వంటి కన్నులు కలదీ, అగు జగదంబయైన గౌరీదేవిని నేను స్తుతించు చున్నాను.

ఈ జగత్తులోని స్థిర చరాదులన్నిటినీ సూత్రముగా చేసుకున్న మాలను గళమున ధరించినదై, ఆధ్యాత్మిక జ్ఞాన మార్గము ద్వారా మాత్రమే సాధించగలిగినదై, పద్మముల వంటి నేత్రములు కలిగిన శ్రీ గౌరీదేవిని ఆరాధిస్తున్నాను.

09. నానాకారైః శక్తికదంబైర్భువనాని
వ్యాప్య స్వైరం క్రీడతి యేయం స్వయమేకా।
కళ్యాణీం తాం కల్పలతామానతిభాజాం
గౌరీమంబామంబురుహాక్షీమహమీడే॥

గౌరీదేవి తాను ఒక్కతిగానే ఉండి శక్తివంతములైన నానారూపములతో లోకముల నన్నిటినీ వ్యాపించి స్వేచ్ఛగా క్రీడించు చున్నది. కళ్యాణ స్వరూపిణి, భక్తుల పాలిట కల్పలత, పద్మములవంటి కన్నులు కలదీ, అగు జగదంబయైన గౌరీదేవిని నేను స్తుతించు చున్నాను.

వివిధములైన శక్తిరూపముల అధికారమలతో, ఈ సమస్త విశ్వమును వ్యాపించి, తనకు ఇచ్ఛ వచ్చిన రీతిగా క్రీడిస్తూ, పవిత్రమై, తనను శరణుజొచ్చే వారలను కల్పతరువుగా కటాక్షిస్తూ, పద్మముల వంటి నేత్రములు కలిగిన శ్రీ గౌరీదేవిని ఆరాధిస్తున్నాను.

10. ఆశాపాశక్లేశవినాశం విదధానాం
పాదాంభోజధ్యానపరాణాం పురుషాణామ్।
ఈశామీశార్ధాంగహరాం తామభిరామాం
గౌరీమంబా మంబురుహాక్షీ మహమీడే॥

తన పాద పద్మములను ధ్యానించు మనుషులకు ఆశాపాశముల వలన కలుగు బాధలను నశింపచేయునదీ, పరమశివుని అర్ధాంగి, పరమేశ్వరీ, పద్మములవంటి కన్నులు కలదీ అగు జగదంబయైన గౌరీదేవిని నేను స్తుతించు చున్నాను.

అంతులేని కోరికలు, అనేక బంధుత్వాలతో వచ్చే ఇబ్బందులను తొలగిస్తూ – తన పాదపద్మములను ఆరాధించే వారిని కరుణించే పద్మములవంటి నేత్రములు కలిగిన శ్రీ గౌరీదేవిని ఆరాధిస్తున్నాను.

11. ప్రాతఃకాలే భావవిశుద్ధః ప్రణిధానాత్
భక్త్యా నిత్యం జల్పతి గౌరిదశకం యః।
వాచాం సిద్ధిం సంపదమగ్ర్యాం శివభక్తిం
తస్యావశ్యం పర్వతపుత్రీ విదధాతి॥

ఎవడైతే శుద్ధమైన హృదయము కలవాడై భక్తితో ప్రాతఃకాలమునందు ఈ గౌరీ దశకమను స్తోత్రమును పఠించునో అతనికి వాక్సిద్ధినీ, ఉన్నతమైన సంపదను, శివభక్తినీ గౌరీదేవి తప్పక ప్రసాదించును.

పరిశుద్ధమైన మనసుతో, మంచి నడవడికలో, భక్తితో, ప్రాతః సమయంలో, ఎవరైతే ఈ గౌరీదశకాన్ని స్మరిస్తారో, వారు గౌరీశంకరుల ఆశీస్సులను పొంది వారి అపార కరుణా కటాక్షాలకు ప్రాప్తులవుతారు.

– – – = – – –

// ఇతి శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్యస్య శ్రీగోవింద భగవత్పూజ్య పాద శిష్యస్య శ్రీమచ్ఛంకర భగవతః కృతౌ గౌరీదశకం సంపూర్ణమ్ //

– – – = – – –

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.–944 044 9650, 994 994 1430)